# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 21 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.14 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## హైదరాబాద్ విచ్చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13

శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో రాహుల్ గాంధీ కి స్వాగతంపలికినవారిలోముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## హైదరాబాద్ చేరుకున్న ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీ!

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13

అర్జెంటీనా ఫుట్ బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నాడు. మెస్సీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నగరానికి విచ్చేశాడు. రోడ్డు మార్గం ద్వారా ఫలక్‌నుమా ప్యాలెస్‌కు చేరుకున్నాడు ఫలక్‌నుమా ప్యాలెస్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, మెస్సీతో 'మీట్ అండ్ గ్రీట్' సెషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెస్సీని కలిసేందుకు 100 మందికి అవకాశం కల్పించారు. వారికి ప్రత్యేక క్యూఆర్ కోడ్‌లను జారీ చేశారు. మెస్సీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. కోల్‌కతాలో ఉద్రిక్త పరిస్థి తులు తలెత్తిన నేపథ్యంలో ఉప్పల్ స్టేడియం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియం నుంచి మెస్సీ త్వరగా వెళ్లిపోవడంపై ఆగ్రహించిన అభిమానులు కుర్చీలు, నీళ్ల బాటిళు విసిరి నిరసన తెలిపారు. ఈ ఘటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు.ఫ్రెండ్లీ మ్యాచ్ జరగనున్న ఉప్పల్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో 3 వేల మంది పోలీసులతో పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేశారు. మ్యాచ్ టిక్కెట్ ఉన్నవారిని మాత్రమే స్టేడియంలోనికి అనుమతించనున్నారు. వాహనాల పార్కింగ్ కోసం 34 ప్రదేశాలలో ఏర్పాట్లు చేశారు. ఉప్పల్ స్టేడియం, దాని పరిసర ప్రాంతాలను సీసీటీవీ కెమెరాలు, డ్రోన్‌ల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. స్టేడియం వద్ద



భద్రతా ఏర్పాట్లను డీజీపీ శివధర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. షెడ్యూల్ ప్రకారం రాత్రి 7.50 గంటల కు ఫుట్‌బాల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. రాత్రి 8.05 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేడియానికి విచ్చేస్తారు. రాత్రి 8.06 గంటలకు మెస్సీ మైదానంలోకి ప్రవేశిస్తారు. రాత్రి 8.08 గంటలకు రోడ్రిగో, లూయిస్ సువారెజ్ మైదానంలోకి వస్తారు. రాత్రి 8.13 గంటలకు పెనాల్టీ షూటౌట్ ఉంటుంది. రాత్రి 8.18 గంటలకు రాహుల్ గాంధీ మైదానంలోకి వస్తారు.

## విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు




విశాఖ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 13 .

సీఎస్, మంత్రులు, ఉన్నతాధికారులు, వీఈఆర్ పరిధిలోని 9 జిల్లాలకు చెందిన కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఈ సమీక్షకు హాజరయ్యారు. విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధి, రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ ఇతర రంగాలకు సంబంధించి మొత్తం 49 ప్రాజెక్టులపై చర్చ జరిగింది.

## అమరావతిలో భూమిలేని పేదల పింఛన్లపై కీలక నిర్ణయం 4,929 మంది పింఛన్ల పునరుద్ధరణపై త్రిసభ్య కమిటీ నిర్ణయం

అమరావతి నివాస్ న్యూస్ డిసెంబర్ 13 అమరావతిలో భూమిలేని పేదల పింఛన్లు రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వం.. రద్దయిన పింఛన్లపై దరఖాస్తుల స్వీకరణకు సీఆర్డీఏకు పచ్చజెండా.త్రిసభ్య కమిటీ నిర్ణయంతో అర్హులైన వారికి నెలకు రూ.5 వేల చొప్పున పింఛను.గ్రామాల్లోని తమ కార్యాలయాల్లో పింఛను దరఖాస్తులు ఇవ్వాలన్న సీఆర్డీఏ.భూమిలేని పేదలకు న్యాయం చేస్తామన్న సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు.



## పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో వ్యవస్థాగత సంస్కరణలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారంఆంధ్రప్రదేశ్




నివాస్ న్యూస్ డిసెంబర్ 13

పరిపాలనలో క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మార్పులు తీసుకురావాలని నిర్ణయం.. క్యాంపు కార్యాలయంలో అధికారులతో పవన్ సమీక్ష.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్, శాఖల ఉద్యోగుల ప్యాట్రన్‌హోదాలపై విస్తృత చర్చ.. ఉద్యోగులకు ప్రోత్సాహక, భరోసా ఇచ్చే వాతావరణం తీసుకురావాలి.. గ్రామాలకు మెరుగైన రోడ్లు, స్వచ్ఛ జలాలందించడం కూటమి ప్రభుత్వం లక్ష్యం.. జల్ జీవన్ మిషన్‌పై నిరంతర సాంకేతిక పర్యవేక్షణ అవసరం–పవన్ కల్యాణ్

## 2027లో గోదావరి పుష్కరాలు!


హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13

పురాణాల ప్రకారం గోదావరి పుష్కరాలు ప్రతి ఏటా 12 ఏళ్లకు ఒకసారి జరుగు మహోత్సవం బృహస్మతి గ్రహం కర్కాటక రాశిలో ప్రవేశించినప్పుడు గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి, పుష్కరాల సమయంలో గోదావరి నది లో స్నానం చేయడం, పూర్వీకులకు పిండ ప్రదానం చేయడం, అత్యంత పవిత్రంగా భావిస్తారు. లక్షలాది మంది భక్తులు నది తీరాలకు చేరుకొని పుణ్య స్నానాలు ఆచరిస్తారు. దానాలు, పూజలు,నిర్వహిస్తారు. గోదావరి పుష్కరాల తేదీలు ముహూర్తం గురించి టిటిడి ఆస్థాన సిద్ధాంతి ఆగమ వైదిక పండితులు ఏపీ దేవాదాయ శాఖ కమిషనర్ కు వివరాలు అందించారు. కమిషనర్ నివేదిక ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాత దేవాదాయ శాఖ ఎక్స్ ఆఫీషియో సెక్రెటరీ డాక్టర్ ఎం హరి జవహర్లాల్ ఉత్తర్వులు జారీ చేశారు పుష్కరాలు మొత్తం 12 రోజులు ఉంటాయి మరియు మొదటి రోజున పుష్కర ఆరంభం ఆద్య పుష్కరం అంటారు. పుష్కరాల తేదీలను తిరుమల జ్యోతిష్య సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద్ అభి ప్రాయాన్ని ప్రామాణికంగా తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. పుష్కరాల నిర్వహణపై కమిషన్ సమర్పించిన నివేదికను ప్రభుత్వం ఆమోదిస్తూ.. అందుకు సంబంధించి ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది.2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు మొత్తం 12రోజులు జరగనున్నాయి. జూన్ 26వ తేదీన పుష్కరాలు ప్రారంభం అవుతాయి. జులై 7వ తేదీన పుష్కరాలు ముగుస్తాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో



స్పష్టం చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ ఎక్స్ఆఫిషియో సెక్రటరీ డా. ఎం. హరి జవహర్లాల్ ఉత్తర్వులు జారీచేశారు.గోదావరి పుష్కరాలకు సంబంధించిన తేదీలపై స్పష్టతనిస్తూ ఉత్తర్వులు జారీ కావడంతో.. తూర్పుగోదావరి జిల్లా సహా గోదావరి పరివాహక ప్రాంతాల్లో పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై త్వరలోనే కార్యాచరణ ప్రారంభం కానుంది..

## మెస్సీతో రేవంత్ రెడ్డి ఫుట్బాల్ మ్యాచ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13

ఉప్పల్ స్టేడియంలో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి ఫుట్బాల్ మ్యాచ్ జరుగుతోంది. తొలుత తన టీమ్ 'సింగరేణి' తరఫున సీఎం రేవంత్ రెడ్డి మైదానంలోకి దిగారు. తర్వాత 'అపర్ణ' టీమ్ తరఫున బరిలోకి దిగిన మెస్సీ.. ఆటగాళ్లతో పాటు రేవంత్కు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఇద్దరూ కలిసి కాసేపు ఫుట్బాల్ ఆడారు. ఈక్రమంలోనే రేవంత్ గోల్ కొట్టారు. వీరిద్దరి ఆట చూసి అభిమానులు కేరింతలు కొడుతున్నారు.

## ఒక రోజు సీఎం అవుతా కవిత


హైదరాబాద్, నివాస్ న్యూస్ డిసెంబర్ 13 బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. జస్ట్ ఇది టాస్క్ మాత్రమేనని.. టెస్ట్ మ్యాచ్ ముందు ఉందన్నారు. ఇకపై తాను సైలంట్‌గా ఉండేది లేదని కుండబద్దలు కొట్టారు. తన జోలికి వస్తే బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పుతానని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. భవిష్యత్‌లో తాను సీఎం అయితే బీఆర్ఎస్ పార్టీపై విచారణ చేపడతానన్నారు. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపై విచారణ చేయిస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరికీ టైమ్ వస్తుందని.. తనకూ ఎప్పుడో ఒకసారి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తాను కూడా ఏదో ఒక రోజు సీఎం అవుతానని ధీమా వ్యక్తం చేశారు కవిత. తనపై ఆరోపణలు చేసిన వారికి లీగల్ నోటీసులు పంపనున్నట్లు తెలిపారు. అలాగే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనపై చేసిన ఆరోపణలపై కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన టీ న్యూస్ ఏమైనా సోషల్




మీడియా అనుకున్నారా? లేక శాటిలైట్ ఛానెల్ అనుకున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసలు ఆ విషయం గుర్తుందా? అంటూ ఆ ఛానెల్ యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణలు చేస్తే.. చెక్ చేసుకోవాలా, లేదా? అంటూ ఆ మీడియాను సూటిగా నిలదీశారు. వారం రోజుల్లోగా క్షమాపణలు చెప్పాలని లేదంటే కోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. తనతోపాటు తన భర్తపై భూకబ్జా ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు.



















# శాంతియుత ఎన్నికల నిర్వహణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం -- ఎస్పీ శబరీష్..



మహబూబాబాద్ జిల్లా డిసెంబర్13(నివాస్ న్యూస్):రేపు జిల్లాలో నిర్వహించనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.రెండవ విడత పంచాయతీ ఎన్నికల కోసం 5 డిఎస్పీలు, 17 సీఐలు, 50 ఎస్.ఐలు మొత్తం 1200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.ప్రతి గ్రామంలో పకడ్బందీ భద్రతా చర్యలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాల మొహరించయని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను, సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ్ణంగా పర్యవేక్షించేలా పోలీస్ బలగాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలను క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా వర్గీకరించి, పరిస్థితిని బట్టి అదనపు పోలీస్ బలగాలను మోహరించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు.

# మాగనూర్ లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దండు జనార్ధనమ్మ.ఇంటింటి ప్రచారం



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండల కేంద్రానికి చెందిన ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి అయిన.వర్కురు. స్వర్ణలత నరేష్. తన స్వచ్ఛందంగా శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన దండు జనార్ధనమ్మ కి మద్దతు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్. సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి మాజీ సింగిల్ విండో ఏఎంసి డైరెక్టర్ వాకిటి శ్రీనివాసులు చాకలి శేఖర్ వాకిటి వాబయ్య. బుక్క మౌలాలి గడ్డం వెంకటయ్య దండు మహాదేవ్. బొంబాయి మహేష్. సర్పంచ్ అభ్యర్థి దండు జనార్దనమ్మ.మాగనూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దండు ఆనంద్ బాల్రాజ్ వేణు గోపాల్. అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేణు దండు మహేష్ ఒంటేలి వెంకటయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఇన్సిడెంట్‌ఫ్రీగా ఎన్నికలు నిర్వహించాలిఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి పనిచేయాలి. ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



నివాస్ న్యూస్ ప్రతినిధి. నారాయణపేట జిల్లా.రెండవ విడత ఎన్నికలకు 700 మంది పోలీసు అధికారులు సిబ్బంది తో భారీ బందోబస్తు ఏర్పాటు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలకాల మొహరంపు.నారాయణపేట జిల్లా: రెండవ విడత గ్రామ పంచాయతీఎన్నికల నేపథ్యం లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో, నిస్పక్షపాతంగా, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఇన్సిడెంట్ ఫ్రీగా ఎన్నికల నిర్వహించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు,సిబ్బంది అందరికి నారాయణపేట జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 700 మంది పోలీసు అధికారులు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, నాలుగు మండలాలలో మొత్తం 28 రూట్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా జరిగిన

# కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరిక



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలం చిన్నగోపుర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరన వారికి కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు తిరుపతి రెడ్డి,పెద్ద కురుమూర్తిగౌడ్,కావాలిఆంజనేయుకురుమ,చిన్న హనుమంతు,పోతుల ఆంజనేయులు,నడిపికురు వనగౌడ్,బోయగోపాల్,బోయ ఆనంద్,రాంపురం నరసింహగోప్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి వీరారెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామోహన్ రెడ్డి తెలిపారు కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జుట్ల హనుమంతు గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచి కృష్ణయ్య శెట్టి విష్ణువర్ధన్ రెడ్డి శివ శంకర్ లక్ష్మణ్ నారాయణ గౌడ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# బ్యాతోల్‌లో ఒక్కసారిగా మారిన రాజకీయం బీఆర్ఎస్‌కు భారీ షాక్, కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు!



సంగారెడ్డి, డిసెంబర్ 13,నివాస్ న్యూస్....సంగారెడ్డి జిల్లాలోని కంది మండలం బ్యాతోల్ గ్రామంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఇన్నాళ్లు బీఆర్ఎస్ ఆధిపత్యంగా ఉన్న గ్రామంలో ఇప్పుడు కాంగ్రెస్ జోరు స్పష్టంగా కనిపిస్తోంది.బీఆర్ఎస్‌కు ఊహించని షాక్ ఇస్తూ మాజీ ఉప సర్పంచ్ ప్రకాష్ నాయక్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు?ప్రస్తుత వార్డు మెంబర్ జంగారి రాజు గౌడ్‌తో పాటు నలుగురు వార్డు మెంబర్లు, సుమారు 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం నాడు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమం సందర్భంగా, టీజీఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి సమక్షంలో ఈ కీలక చేరికలు జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధత తమను ఆకర్షించిందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి కాంగ్రెస్‌నే సరైన దారి అని నమ్మకంతో పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు.భారీ చేరికలతో బ్యాతోల్‌లో కాంగ్రెస్ బలం మరింత పెరగగా, స్థానిక రాజకీయాల్లో కొత్త ఉత్సాహం, కొత్త సమీకరణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# టెట్‌పై పార్లమెంట్‌లో ప్రస్తావించడంపై హర్షం

పల్నాడు జిల్లా : టెట్‌పై సుప్రీం కోర్టు ఆదేశాలను పున:సమీక్షించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో నరసరావుపేట ఎంపీ, టిడిపి ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రస్తావించడంపై యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఎంపిని ఆయన క్యాంపు కార్యాలయంలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ సభ్యులు శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.మోహనరావు మాట్లాడుతూ యుటిఎఫ్ పల్నాడు జిల్లా కమిటీ ప్రతిపాదనతో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని దేశ వ్యాప్తంగా సర్వీసుల్లో కొనసాగుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల భవిష్యత్‌ను ప్రభావితం చేసే కీలక అంశాన్ని ఎంపి ప్రస్తావించారన్నారు. 15 నుండి 30 ఏళ్ల అనుభవం కలిగి గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు మరోసారి టెట్ లాంటి ప్రవేశ పరీక్ష రాయాల్సి రావడం ఇబ్బందికి గురిచేసే అంశమని చెప్పారు

# విద్యార్థుల బకాయిలు విడుదల చేయాలని టీఎస్ఎస్ఎ డిమాండ్.

## ముఖ్యమంత్రి కి విద్య పై పేద బడుగు బలహీన వర్గల విద్యార్థుల పై ప్రేమ ఉంటే వెంటనే పెండింగ్ ఫీజ్ బకాయిలను విడుదల చేయాలి .దామాల సత్యం.ఖమ్మం :

నివాస్ న్యూస్ ప్రతినిధి



ఖమ్మం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యపై నిజమైన ప్రేమ ఉంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు రావలసిన వేలకోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఎస్ఎ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యం డిమాండ్ చేశారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ మీటింగ్‌లో ప్రొఫెసర్ కాసిం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యపై ఎక్కువ ప్రేమ ఉందని వ్యాకాయానించిన నేపథ్యంలో దామల సత్యం స్పందించారు. ముఖ్యమంత్రికి విద్యపై నిజంగా ప్రేమ ఉంటే పేద విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించాలని, వేలకోట్ల రూపాయల బకాయిలను విడుదల చేయాలని కోరారు.విద్యార్థుల గురుకులాలకు సొంతభవనాలు నిర్మించాలని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని సత్యం పేర్కొన్నారు. వేలకోట్ల బకాయిలను విడుదల చేయకుండా పేద విద్యార్థులను బాధపెడుతున్నప్పుడు ప్రొఫెసర్ కాసిం ముఖ్యమంత్రిని పొగడడం బాధాకరమని విమర్శించారు.ప్రొఫెసర్ కాసిం ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి గుర్తు చేయవలసిందిగా, పేద విద్యార్థుల పట్ల ఆయనకున్న ప్రేమను చర్యల ద్వారా చాటుకోవాలని టీఎస్ఎస్ఎ తరపున డిమాండ్ చేశారు.

# మతాలు వేరైనా మనమంతా భారతీయ ముద్దుబిడ్డలం అని చాటి చెప్పిన వరదయ్యపాలెం మండలంలోని ముస్లిం మైనార్టీ సోదరులు

## వెల్లివిరిసిన మతసామరస్యం మతాలు వేరైనా .. మనమంతా ఒక్కటే.. అందరం భారతీయులం అంటూ సామాజిక స్ఫూర్తి నింపిన ముస్లిం సోదరులు

నివాస్ న్యూస్ ప్రతినిధి



సత్యవేడు వరదయ్యపాలెం మండలం కడూరు గ్రామంలోని అయ్యప్పస్వాములకు ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ అబ్దుల్ ఆధ్వర్యంలో విందు (బిక్ష)ఏర్పాటుమతసామరస్యానికి ప్రతీకగా.. మతాలు వేరైనా.. మనసులు ఒకటై.. మనమంతా భారతీయులం..అనే సామాజిక స్ఫూర్తిని నింపుతూ భావితరానికి ఆదర్శంగా నిలిచేలా అయ్యప్ప మాల ధరించి దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు విందు (బిక్ష) సమర్పించి తమ మత సామరస్యాన్ని చాటుకున్నారు వరదయ్యపాలెం ముస్లిం సోదరులుకడూరు గ్రామం లోని అయ్యప్పస్వాములకు ముస్లిం మైనార్టీ నాయకుడు షేక్ అబ్దుల్ ఆధ్వర్యంలో విందు అల్పాహారం(భిక్ష)ఏర్పాటు చేశారు. విన్నూతంగా ఏర్పాటు చేసిన ఈ విందుపై అయ్యప్ప స్వాములు నుంచి విశేష స్పందన ఆదరణ వ్యక్తం అయిందిముస్లిం సోదరుల ఆత్మీయతకు ముగ్ధులైన అయ్యప్ప స్వాములు ముస్లిం సోదరుల పట్ల తమ సోదర అబిమానాన్ని చాటుకున్నారునూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన షేక్ అబ్దుల్ కు మరియు ముస్లిం మత పెద్దలకు ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. భారతీయ సంస్కృతి సంప్రదాయంను గౌరవిస్తూ ముస్లిం సోదరులు చూపిన ఈ విన్నూత ప్రయోగం అందరికీ స్ఫూర్తిగా ఆదర్శంగా నిలిచి పోతుందని స్వాములు ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారుఅదేవిధంగా తమ విన్నపాన్ని మన్నించి.. బిక్ష సమర్పించడానికి మంచి హృదయంతో అంగీకరించి ఆహ్వానించిన అయ్యప్ప స్వాములకు ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో మండలంలోని మైనార్టీ మత పెద్దలు ఫిరోజ్ ఖాన్. సల్లావుద్దీన్.ముబారక్. షహీద్.ఫారుక్.బర్కత్.లతీఫ్ మౌలానా.ఆటో మస్తాన్.మినహాజ్. రమేష్.పాల్గొన్నార

# అంగరంగ వైభవంగా మాజీ మంత్రి తనయుడు పసుపులేటి పవన్ కుమార్ 40వ జన్మదిన వేడుకలు



కడప జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-ఉమ్మడి కడప జిల్లా కడప పట్టణం శ్రీ విజయ సేవ సమితి శనివారం నాడు పసుపులేటి పవన్ కుమార్ అభిమానులు అక్కడ వున్నా నిరాశ్రయులకి అందరికి కేక్ కట్ చేసి అందరికి పండ్లు పంచి పెట్టినారు శ్రీ విజయ సేవ సమితి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పసుపులేటి పవన్ కుమార్ ఏదరికో పేద ప్రజలకి ఇంటి పెద్దా కొడుకుగా వారికీ అన్ని విధాలుగా సహాయాలు చేస్తూ గత 45సంవత్సరాలు నుండి పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టు ని స్థాపించి కడప జిల్లా ప్రజల ఆరాధ్య దేవుడిగా పూజిస్తారు ఎవ్వరికి ఏ సహాయం అవసరం వచ్చినా ఈ ఇంటి తలుపు తట్టితే అంత మంచి జరుగుతుంది అని నమ్ముతారు అంతే కాదు ఇతను చేసే పుణ్య కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు అక్కడ ప్రజలు చరిత్రలు చరిత్రలుగా చెప్పుకుంటారు ఇలా ఎంతో మందికి చేసిన కార్యక్రమాలు గురించి చెప్పుకుంటున్నారు చెప్పుకోవడం కూడా చరిత్ర మిమల్ని ఎవరితో పోల్చలేం ఒక్క పోలికతో సరి పెట్టలేను చెద పురుగులతో నిండిన ఈ స్వార్థపు సమాజం లో నిస్వార్థంగా ఉన్నా నువ్వు నిలువెత్తు నిదర్శనం మాకు తొడబుట్టిన వాళ్లనే కనీసం పలకరించని ఈ మనుషుల మధ్యలో ఆప్యాయతతో ప్రేమగా మెదిలే మీరంటే ఇష్టం ఉండని వారు ఉంటారా అని నేననుకోవటం లేదు మీ సమాజంలో జరుగుతున్న ఎన్నో మంచి చెడు విషయాలను ప్రపంచానికి చాటి చెప్పి ఎంతో మందికి అనేక విధాలుగా సహాయ




పడుతున్నారు పసుపులేటి పవన్ కుమార్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషం గా ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరి ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుణ్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము మాజీ మంత్రి స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య లాగానే పవన్ కుమార్ కూడా ప్రజలకి సేవ చేయాలనీ మేము ఆ దేవా దేవుడిని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమం లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పసుపులేటి శ్రీనివాసులు సంకల్ప వేదిక జిల్లా మహిళా సారాధిక విభాగం ప్రెసిడెంట్ వీరనాల గృహలక్ష్మి రాయల్ పి వి ప్రసాద్ జిటి కుమార్‌పసుపులేటి శ్రీనివాసులు పసుపులేటి వినోద్ ముక్కర ఓబయ్య రియాజ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు...

# రోడ్ల నిర్మాణం ద్వారా అభివృద్ధి వేగవంతం

ఉంగ్రాజవరంపటిష్టమైన రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి వేగవంతం అవుతుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలోని చివటంలో కొనసాగుతున్న ప్రధాన రహదారి నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. అధికారులకు, నాయకులకు, స్థానికులకు పలు సూచనలు చేశారు. గమిని స్పిన్నింగ్ మిల్లు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న కారణంగా, దానిని ఆ ప్రదేశం నుండి తొలగించి మరో చోట ఏర్పాటు చేయమని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నాణ్యతతో కూడిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మంత్రి దుర్గేష్‌ను గమిని స్పిన్నింగ్ మిల్ అధినేత గమిని రాజా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా తాడిపత్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, తమ గ్రామంలో రెండు కిలోమీటర్ల నిడివి గల లక్ష్మీదేవి పుంత రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన మంత్రికి, నిమ్మల సాంబమూర్తితో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ ఆగ్రో ఇండిస్టీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎంవివి.కౌటిల్య, చివటం పిఎసిఎస్ చైర్మన్ ముళ్ళపూడి పాండురంగారావు, టిడిపి మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, రాచమళ్ల శ్రీను, ఎంపిటిసి వేములు సత్యనారాయణ, అబ్బిరెడ్డి శివ సతీష్, కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ, ఎంపిటిసి కాకర్ల కరుణాకర్, ఈడుపుగంటి పాండురంగారావు, కూటమి నాయకులు, పంచాయతీరాజ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 20న జరుగు ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సును జయప్రదం చెయండి : ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ




నివాస్ న్యూస్ కొత్తగూడెండిసెంబర్ 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఐదవ సదస్సును జయప్రదం చేయాలని ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే గోపికృష్ణ కోరారు. శనివారం జిల్లా కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇదిగో మీ భావాన్ని నిలుపుతూ, భాషా-వ్యాకరణ దోషాలు సరిచేసి పెద్దగా, ప్రభావవంతంగా మళ్లీ రచించి ఇస్తున్నానాని అంబేద్కర్ ఇచ్చిన పిలుపులో భాగంగా బ్లాక్ కోట్స్ ఫర్ బ్లూ రెవల్యూషన్న్యాయవాదుల హక్కులు, సమస్యలు,భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, సామాజిక,ఆర్థిక సమస్యలపై నిరంతర పోరాటం చేయడమే కాకుండా,ప్రత్యేకంగా అట్టడుగు వర్గాల న్యాయవాదులను విద్య ద్వారా మాత్రమే విముక్తి చేయాలనే లక్ష్యంతో 365 రోజులు ఆన్లైన్ ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జ్ ,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తదితర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న న్యాయవాదులకు నిరంతరంగా అందిస్తున్న ఏకైక న్యాయవాద సంస్థ ఐ.ఎల్.పీ.ఏ నిలుస్తోందని.మహాత్మా జ్యోతిబా పూలే,బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ భావజాలాన్ని ఆధారంగా చేసుకొని,సమానత్వం,న్యాయం,సామాజిక చైతన్యాన్ని లక్ష్యంగా పెట్టుకొని న్యాయవాదుల మధ్య అవగాహన పెంచుతూ, వృత్తిలో వెనుకబడిన వర్గాలకు దిశానిర్దేశం చేసే ఈ రాష్ట్ర మహాసభను అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ సభ్యులు భానుప్రియ,యెర్రా కామేష్,సాధిక్ పాషా,అంబటి రమేష్,మారపాక రమేష్, వడ్లకుండ హరి పాల్గొన్నారు


## ఘనంగా ఉత్తరా నక్షత్ర వేడుకలు



సంగారెడ్డి,డిసెంబర్ 13,నివాస్ న్యూస్...సంగారెడ్డి పట్టణంలోని శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం ఉత్తరా నక్షత్ర వేడుకలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరావు జోషి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, గోపూజ కార్యక్రమాలు చేశారు.అలాగే శ్రీ మణికంఠ అయ్యప్ప ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాము గురుస్వామి ఆధ్వర్యంలో పల్లెకి సేవా కార్యక్రమం చేపట్టారు. ఉత్తరా నక్షత్ర వేడుకల్లో పాల్గొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు.

## భద్రాచలం వాసవి క్లబ్ 2026 నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సత్రం లో వాసవి క్లబ్ భద్రాచలం పూర్వపు అధ్యక్షుల సమక్షంలో 2026 వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు గా వనమా కిరణ్ కుమార్,పెనుగొండ సంతోష్ కుమార్, నాళ్ళ సాయచంద్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ సమావేశం వాసవి అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల పంచాయతీ ఎన్నికల లో 1 వ వార్డ్ సభ్యునిగా ఎన్నికైన సురే వెంకట చెంచు సుబ్బారావు ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో 2026 సంవత్సరానికి గాను వి 106 ఏ ఎలక్ట్ గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్,ఎలక్ట్ కాబినెట్ కార్యదర్శి చింతల వినోద్ కుమార్,2026 రీజియన్ చైర్మన్ బండారు కృష్ణయ్య,2025 కాబినెట్ జాయింట్ సెక్రటరీ చారుగుండ్ల రామకృష్ణ,2025 ప్రధాన కార్యదర్శి అద్దంకి శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ విలాస్ బ్రిడ్జిపై ఏకపక్ష ధోరణి : వైసిపి

గుంటూరు జిల్లా ప్రతినిధి : శంకర్ విలాస్ బ్రిడ్జినిర్మాణంపై కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తోపాటు పలువురు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. ఈ పనులను వైసిపి నేతల బృందం శనివారం పరిశీలించగా రాంబాబు మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం వల్ల ప్రజలు, షాపుల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగిల్ పిల్లర్స్‌తో ఫ్లై ఓవర్ బ్రిడ్జి తరహాలో చేపట్టాలని, అంతేగాక ఆర్‌యుబిని కూడా నిర్మించాలని 2017లో టిడిపి ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించినా ఇప్పుడు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్రం నుంచి రూ.168 కోట్లతో ప్రతిపాదనలకు అనుమతి పొందితే కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కేవలం రూ.98 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి తెచ్చారని, బ్రిడ్జి కోసం భూములిచ్చిన షాపులు యజమానులకు నష్టపరిహారం ఇవ్వకుండానే బలవంతంగా ఖాళీ చేయించారని అన్నారు. పలువురు కోర్టుకెళ్లినా, కోర్టు ఉత్తర్వులు ఇచ్చినా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు.

## 181 లీటర్ల అక్రమ మద్యం పట్టివేత: టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు




నివాస్ న్యూస్.ప్రతినిధి

నారాయణపేట జిల్లా.ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా నారాయణపేట మండలం పేరపల్లి గ్రామంలోని అశోక్ గౌడ్ కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచినట్లు పక్కా సమాచారం అందడంతో నారాయణపేట టౌన్ పోలీసులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో మొత్తం 181 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకొని నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. విచారణలో స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు రూ. 65,600/-గా నిర్ధారించబడిందని తెలిపారు. అక్రమంగా మద్యం నిల్వ ఉంచినందుకు సంబంధిత వ్యక్తి అశోక్ గౌడ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం, డబ్బు పంపిణీపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## గోదావరి పుష్కరాలు 2027 తేదీలు ఖరారు

### జూన్ 26 నుంచి జూలై 7 వరకు

### నిర్వహణపుష్కరాలపై ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13

తేదీల నిర్ణయానికి తిరుమల జ్యోతిష్య సిద్ధాంతి తంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద్ అభిప్రాయం ఆధారంగా నిర్ణయంపుష్కరాలు మొత్తం 12 రోజులు పుష్కరప్రవేశం: జూన్ 26, 2027పుష్కర సమాప్తి: జూలై 7, 2027కమిషనర్ నివేదికపై ప్రభుత్వం ఆమోదంఉత్తర్వులు జారీ చేసిన దేవ దాయ శాఖ ఎక్స్ఆఫిషియో సెక్రటరీ డా. ఎం. హరి జవహర్లాల్.

## క్లాస్ రూంలో కుప్పకూలిన అమ్మాయి





ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13

విద్యార్థుల్లోనూ గుండెపోటు మరణాలు సంభవించడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్ కోనసీమ (ఆ) రామచంద్రాపురంలో పదో తరగతి స్టూడెంట్ క్లాస్ రూమ్లోనే కుప్పకూలిపోయింది. క్లాస్ వింటున్న విద్యార్థిని ఒక్కసారిగా వెక్కిళ్లు మొదలయ్యా యి. అంతలోనే ఆమె స్పృహతప్పి కింద పడిపోయింది. స్కూల్ సిబ్బంది వెంటనే ఆమెను సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు

## రాష్ట్రంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు నూతనంగా ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 16వ తేదీ న నియామక పత్రాలు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 అందజేయనున్నారు మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ లోని పరేడ్ గ్రౌండ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబు తో కలిసి ఏర్పాట్లు పరిశీలించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. 16వ తేదీన జరిగే కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు వారి కుటుంబసభ్యులతో హాజరయ్యేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## పారదర్శక ఎన్నికలే లక్ష్యం: నాగారం సర్కిల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ముమ్మరం






నివాస్ న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం సర్కిల్ జీహెచ్ఎంసీ: డిసెంబర్ 13 ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆదేశాల మేరకు, రాబోయే ఎన్నికలను పారదర్శకంగా, స్వేచ్ఛాయుతంగా మరియు న్యాయసమ్మతంగా నిర్వహించే లక్ష్యంతో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ? ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలన (ఫీల్డ్ వెరిఫికేషన్) కార్యక్రమం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), నాగారం సర్కిల్‌లో చురుగ్గా కొనసాగుతోంది.ఎన్నికల అధికారులు, సూపర్వైజర్లు, మరియు బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) వార్డుల వారీగా విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్ల జాబితాలోని వివరాలను కూలంకషంగా పరిశీలిస్తున్నారు. ముఖ్య పరిశీలనలు:ఈ ఫీల్డ్ వెరిఫికేషన్‌లో ప్రధానంగా కొత్త ఓటర్ల నమోదు, అర్హత కోల్పోయిన మరియు మృతుల పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, మరియు ద్వంద్వ ఓటర్ల గుర్తింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అంతేకాకుండా, పోలింగ్ కేంద్రాల స్థానం, వాటి పరిధి సరిహద్దులు, మరియు ఓటర్లకు అవసరమైన మౌలిక వసతుల లభ్యతపై కూడా తనిఖీలు నిర్వహిస్తున్నారు.నాగారం సర్కిల్ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఏఈఆర్‌వో) ఎస్. భాస్కర్ రెడ్డి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, బీఎల్‌వోలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఆర్‌వో భాస్కర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, ఎన్నికల కమిషన్ చేపట్టిన ఈ కీలక ప్రక్రియకు ప్రతి ఓటరు పూర్తి సహకారం అందించాలని, అవసరమైన వివరాలను సరైన, ప్రామాణిక ఆధారాలతో సమర్పించాలని కోరారు.నాగారం సర్కిల్‌లో జరుగుతున్న ఈ ఫీల్డ్ వెరిఫికేషన్ కార్యక్రమంలో నలుగురు సూపర్వైజర్లు మరియు 44 మంది బీఎల్‌వోలు పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డినివాస్





న్యూస్ మేడ్చల్ జిల్లా నాగారం డిసెంబర్ 13 ప్రతినిధినాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి శనివారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థలకు సంబంధించిన అంశాలు, నాగారం మున్సిపాలిటీ పరిధిలో పార్టీ కార్యకలాపాలు, పార్టీ బలోపేతం, రానున్న ఎన్నికల వ్యూహాలపై నాయకులతో విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. నాగారం ప్రాంత అభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారంపై నాయకుల మార్గదర్శకాలను స్వీకరించినట్లు తెలిపారు. ఈ భేటీలో ముప్పు శ్రీనివాస్ రెడ్డితో పాటు గోధుమకుంట మాజీ ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనపురం కొండల్ రెడ్డి, గోధుమకుంట మాజీ వార్డు సభ్యులు చీర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వారికి నిర్మల. ఓడిన వారికి జగ్గారెడ్డి సన్మానం





సంగారెడ్డి, డిసెంబర్ 13,నివాస్ న్యూస్....సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ కండువా తో గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులతో పాటు, ఓడిన సర్పంచ్, వార్డ్ అభ్యర్థులతో సమావేశంకొండాపూర్ సర్పంచ్ గా పోరాడి ఓడిన మస్కు అలివేని నర్సింహారెడ్డి కి సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమిస్తున్నట్లు ప్రకటించిన జగ్గారెడ్డిసంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం...సంగారెడ్డి నియోజకవర్గంలో గెలిచిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్, ఉప సర్పంచ్ లను సన్మానించిన డిసిసి అధ్యక్షురాలు..టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డిఎన్నికల్లో పోరాడి ఓడిపోయిన సర్పంచ్, వార్డ్ మెంబెర్స్ ల ను సన్మానించిన టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిసంగారెడ్డి నియోజక వర్గంలో 45 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థుల విజయం...జగ్గారెడ్డి కామెంట్స్?నేను రాకున్నా మీరు గెలిచి రావాలని చెప్పిన..నేను ప్రచారానికి రాకున్నా పార్టీ బలం మీ యుక్తి,శక్తితో గెలిచి వచ్చారు..మీ కృషి, కష్టంతో పాటు అన్ని వర్గాల , అన్ని మతాల సహకారంతో గెలిచి వచ్చారుకండువా వేసుకుని గెలిచిన వారు నా సర్పంచ్ లు, కండువా వేసుకుని ఓడిపోయిన సరే వారు నాకు సర్పంచ్ లు అని ముందే చెప్పినగెలిచిన వారికి నిర్మలా ఓడిన వారికి నేను సన్మానం చేస్తా. ఎందుకంటే నేను కూడా ఓడిపోయిననేను రాకున్నా గెలిచి చూపించారు.. మీ అందరికీ నా అభినందనలుకాంగ్రెస్ పార్టీ రెబల్ గా నిలబడి గెలిచిన వారికి నో ఎంట్రీ.ఇండిపెండెంట్ గా గెలిచిన వారు కాంగ్రెస్ లోకి రావాలనుకుంటే బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు నిర్ణయం తీసుకోండికొండాపూర్ సర్పంచ్ గా ఓడిపోయిన మస్కు అలవేని నర్సింహా రెడ్డి ని సదాశివ పేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తున్నట్లు ప్రకటించిన జగ్గారెడ్డి.

## మెస్సికి మమతా బెనర్జీ క్షమాపణలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13

కోల్‌కతా ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సి పర్యటన సందర్భంగా కోల్‌కతా సాల్ట్‌లేక్ స్టేడియంలో గందరగోళం చోటుచేసుకోవడంపై సీఎం మమతా బెనర్జీ విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మెస్సికి, క్రీడాభిమానులకు క్షమాపణలు చెప్పారు. ఈ వ్యవహారంపై విచారణ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. స్టేడియం నుంచి మెస్సి త్వరగా వెళ్లిపోయాడంటూ అంతకుముందు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మైదానంలోకి కుర్చీలు, వాటర్ బాటిళ్లు విసిరేశారు.

## సర్పంచి స్పెషల్ స్టోరీ

# కులమత వర్గాన్ని కాదు? వ్యక్తిని చూడండి..!

### గ్రామ అభివృద్ధికై ... సేవకున్ని ఎన్నుకోండి....!
### 'కులమతాలు కట్టిపడితేధర్మము దూరమగునయ్యా"
### చుంచు కుమార్ప్రజా ధర్మ పార్టీరాష్ట్ర అధ్యక్షులు

'నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 13:

గ్రామాలే దేశానికి పునాది.
గ్రామం బాగుంటే రాష్ట్రం బాగుంటుంది.
కానీ నేడు అనేక గ్రామాల్లో
రహదారులు, మురుగు కాలువలు, విద్యుత్ సదుపాయాలు లేక
పేరు మాత్రమే గొప్పగా మిగిలి,
నిజమైన అభివృద్ధి కుంటుపడుతుంది.
ఈ దుస్థితికి ప్రధాన కారణం
గ్రామ పాలనను సేవ నుంచి రాజకీయంగా మార్చడం.
అందుకే ఈసారి ప్రజలు ఆలోచించాలి.
కులమత వర్గాన్ని కాదు వ్యక్తిని చూసి నిజమైన సేవ చేసే అభ్యర్థిని ఎన్నుకోవాలి.
సర్పంచి అంటే అధికారం కాదు ..ఓ బాధ్యత
సర్పంచి రాజకీయ నాయకుడు కాదు.
గ్రామానికి సేవ చేసే బాధ్యతగల సేవకుడు.
వ్యక్తిగత లాభం కాదు –
గ్రామ ప్రజల సమిష్టి ప్రయోజనమే ఆయన లక్ష్యం కావాలి.
వేమన చెప్పినట్టు –
!"స్వార్థము విడిచిన వాడేసర్వజన హితుడు"
అలాంటి హితుడినే సర్పంచిగా ఎన్నుకోవాలి.
సర్పంచికి ఉండవలసిన ముఖ్య లక్షణాలు
గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉండాలి
బాధితుల సమస్యలను చిత్తశుద్ధితో విని పరిష్కరించాలి
కులం, వర్గం, పార్టీ, బంధుత్వం అనే తేడా లేకుండాఅందరినీ
సమానంగా చూడాలి
గ్రామ నిధులను పూర్తిగా పారదర్శకంగా వినియోగించాలి
ప్రతి పైసా గ్రామ ప్రజల అవసరాలకే ఖర్చు చేయాలిప్రభుత్వ పథకాలు ?
అర్హులకే అందించాలి
ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
గ్రామ సభల ద్వారా తీర్మానాలు చేసిపథకాలు అర్హులకే అందేలా చూడాలి
సంక్షేమ ఫలాలను నిస్వార్థంగా పంచాలివేమన హెచ్చరిక
"ధనము దాచిన వాడే దొంగ'
'ప్రజాధనం ప్రజలకే చేరాలి.
గ్రామ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికలు అవసరం
:సర్పంచి చేపట్టాల్సిన పనులు:
రోడ్లు, మురుగు కాలువల అభివృద్ధి
విద్యుత్, వీధి దీపాల నిర్వహణ
పాఠశాలలు, వైద్య సదుపాయాల బలోపేతం
యువతకు ఉపాధి అవకాశాలు
గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు



గ్రామ సభలు క్రమం తప్పకుండా నిర్వహణ
స్మశాన వాటికలకు తగిన సదుపాయాలు
గ్రామ సమస్యలను పెండింగ్‌లో పెట్టకుండాతక్షణమే పరిష్కరించాలి.
ప్రజలతో సంభాషణే సర్పంచి నిజమైన బలం:
ఎవరు ఏం అడిగినా ఓపికతో వినాలి
నీతి, నిజాయితీతో స్పష్టంగా సమాధానం ఇవ్వాలి
గొడవలు, కేసులు, కొట్లాటలు జరగకుండా చూడాలి
ప్రజల మధ్య సత్సంబంధాలు పెంచాలి
గ్రామంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పాలిసామాజిక బాధ్యత:
గ్రామంలో మద్యపాన నిషేధానికి కృషి చేయాలి
యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచాలి"మత్తులో మునిగిన గ్రామంభవిష్యత్తును కోల్పోయే ప్రమాదం" ?

చుంచు కుమార్ ప్రజలకు విజ్ఞప్తి:

ఈ అన్ని సమస్యలకు పరిష్కారం చూపగలనీతి, నిజాయితీ, ధర్మం ఉన్న వ్యక్తినేగ్రామ సర్పంచిగా ఎన్నుకోవాలనిప్రజా ధర్మ పార్టీ కోరుతోంది.మీ గ్రామ అభివృద్ధికై నా తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుంది.కుల మత వర్గ రాజకీయాలు కాదు ?వ్యక్తిగత విలువలే గ్రామ భవిష్యత్తు.సరైన సర్పంచిని ఎన్నుకుంటేగ్రామం నిజమైన వెలుగులోకి వస్తుంది."ఆలోచించి ఓటేయండి ?మీ గ్రామ భవిత మీ చేతుల్లోనే ఉంది."

# తిరుమలలో సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రత్యేక దర్శనం

తిరుమల నివాస్ న్యూస్ డిసెంబర్ 13 తిరుమలసినీ పరిశ్రమలో సూపర్ స్టార్‌గా పేరుగాంచిన రజనీకాంత్ కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. విఐపి విరామ సమయంలో ఆయన ఆలయానికి చేరుకుని స్వామివారి ప్రత్యేక సేవల్లో పాల్గొన్నారు.కఠిన భద్రతా ఏర్పాట్ల మధ్య ఆలయంలోకి ప్రవేశించిన రజనీకాంత్‌కు టీటీడీ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్న ఆయనకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.సాధారణంగా ఆధ్యాత్మిక నిబద్ధతకు ప్రాధాన్యం ఇచ్చే రజనీకాంత్, కీలక సందర్భాల్లో తిరుమల శ్రీవారిని దర్శించడం తెలిసిందే. తాజా దర్శనం అనంతరం ఆయన ప్రశాంతంగా ఆలయం నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆయనను చూసేందుకు తరలివచ్చారు.







# సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న దుర్గం నగేష్

### మార్షల్ దుర్గం నగేష్ విశిష్ట కృషికి అంతర్జాతీయ గుర్తింపు

చెన్నై, హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 తెలంగాణకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త మార్షల్ దుర్గం నగేష్ (నాగేశ్వరరావు)కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. సామాజిక సేవ రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తించిన అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ ఆయనకు "డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీస్" గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.?యూనివర్సిటీ వార్షిక కాన్వొకేషన్ సందర్భంగా డిసెంబర్ 13, 2025న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ డా. పి. మాన్యువెల్ చేతుల మీదుగా నగేష్ ఈ గౌరవాన్ని అందుకున్నారు. విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, హక్కుల సాధన, సామాజిక న్యాయం వంటి రంగాలలో దుర్గం నగేష్ గత 20 ఏళ్ళుగా చేస్తున్న నిరంతర సేవ, బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని యూనివర్సిటీ బోర్డు సభ్యులు కొనియాడారు. ?ఈ సందర్భంగా దుర్గం




నగేష్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు మాత్రమే కాదని, సమాజ మార్పు కోసం శ్రమిస్తున్న ప్రతి సేవాకారునికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన యూనివర్సిటీ వ్యవస్థాపకుడు చైర్మన్ డాక్టర్ పి మాన్యువేల్ కు , డాక్టర్ మహమ్మద్ ఆరిఫ్ ఉద్దీన్ కు ,తనకు అండగా అందగా నిలిచిన తల్లిదండ్రులకు భార్య ప్రమీలకు సమతా ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.?సామాజిక సేవకు లభించిన ఈ అంతర్జాతీయ గుర్తింపు, దుర్గం నగేష్ సేవా ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. పలువురు ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవకులు ఆయనను అభినందించారు.?

# సమ న్యాయ సాధనలో న్యాయవాదులు ముందుండాలి

### ఐఎల్పీఏ 5వ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి
### ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు పిలుపు






నివాస్ న్యూస్ । ఖమ్మం జిల్లా ప్రతినిధిడిసెంబర్ 13

స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడిచినప్పటికీ, దేశంలో నూటికి 85 శాతం మంది ప్రజలు ఇప్పటికీ జీవనోపాధి కోసం పోరాడే పరిస్థితిలోనే ఉన్నారని, ఇలాంటి సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనలో న్యాయవాదులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వరరావు అన్నారు.ఈ నెల 20న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరగనున్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఎఒఖం) 5వ రాష్ట్ర సదస్సు సందర్భంగా గోడపత్రికలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దేశం గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ, ఆ అభివృద్ధి ఫలాలు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై, మెజారిటీ ప్రజలు అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల వల్ల సమాజంలో అసమానతలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని అన్నారు.రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన, ఉన్నత విద్యావంతులైన న్యాయవాదుల పోరాటం ద్వారానే సమసమాజం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

సామాజిక న్యాయానికి ఐఎల్పీఏ పోరాటం – ఎన్.జే. శాంసన్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎల్పీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జే. శాంసన్ మాట్లాడుతూ,పూలే?అంబేద్కర్ సిద్ధాంత పునాదిపై న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం, సామాజిక న్యాయం కోసం ఐఎల్పీఏ నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ఈ ఉద్యమంలో న్యాయవాదులు భాగస్వాములవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర సదస్సులో చర్చించే ముఖ్య అంశాలు

డిసెంబర్ 20న కొత్తగూడెంలో జరగనున్న రాష్ట్ర సదస్సులో కింది నాలుగు కీలక అంశాలపై విస్తృత చర్చ జరగనుందని తెలిపారు:

రాజ్యాంగ విలువలు
ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాల హక్కులు
ఈడబ్ల్యూఎస్‌కు ఉన్న నిబంధనలు ఓబీసీలకు ఎందుకు లేవు
మహిళా కోటాలో బహుజన కోటా

న్యాయవాదుల రక్షణ చట్టంసదస్సుకు హాజరయ్యే ముఖ్య అతిథులుఈ రాష్ట్ర సదస్సుకు:

మాజీ హైకోర్టు న్యాయమూర్తి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా

కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్,అదనపు జిల్లా జడ్జి ఎస్. సరిత

విశిష్ట అతిథులుగా–

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు,కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ,ఐఎల్పీఏ జాతీయ అధ్యక్షులు సుజాత కె. చౌదంతేలు ? గౌరవ అతిథులుగా హాజరవుతారని తెలిపారు.విశాల స్థాయిలో పాల్గొనాలిఈ సదస్సుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుఈ సమావేశంలో ఐఎల్పీఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్,న్యాయవాదులు మేకల సుగుణాకర్ రావు, కిషోర్ అంబేద్కర్, కె. రాకేష్, విప్లవ కుమార్, సునంద, చరణ్, హరీష్, జి. రామకృష్ణ, పి. జగదీష్, వారాల నరసింహరావు, ఎం. శ్రీనివాసరావు, పి. రామబ్రహ్మం, పిడతల రామ్మూర్తి, డి. భవాని, టి. లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి కొత్త పేరు

### సంవత్సరానికి 120 రోజుల పనికి కేంద్రం ఆమోదం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన కీలక నిర్ణయాన్ని తీసుకుంది. దేశవ్యాప్తంగా అమల్లో ఉన్న ఈ పథకానికి పేరుమార్పునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇకపై ఇది "పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకం" పేరుతో కొనసాగనుంది. గ్రామీణ నిరుద్యోగుల జీవనోపాధిని బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పథకంలో మరో ప్రధాన మార్పు చేసింది. ఇప్పటి వరకు 100 రోజులు ఉపాధి కల్పించిన ఈ పథకం కింద, ఇకపై సంవత్సరానికి 120 పని దినాలు తప్పనిసరిగా అందించాల్సి ఉంటుంది. ఎక్కువకాలం ఉపాధి లభించేందుకు ఈ నిర్ణయం దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. పథకం అమలు కోసం ప్రభుత్వ ఖజానా నుంచి భారీగా నిధులు కేటాయించాయి. తాజా నిర్ణయం ప్రకారం ఈ పథకానికి రూ. 1.51 లక్షల



కోట్లు విడుదల చేయబడనున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, కార్మికులకు ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలకు ఈ నిధులు వినియోగించబోతున్నట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ఈ మార్పులు గ్రామీణ కుటుంబాలకు ఆర్థికంగా ఉపశమనం కలిగిస్తాయని, నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

# అజ్ఞాన అంధకారాన్ని తొలగించేదే విద్య

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : విద్యను అందించే దేవాలయం విశ్వవిద్యాలయని, దాని నిర్మాణానికి ఎందరో త్యాగాలు చేశారని, వాటిని గుర్తుచేసుకుంటూ విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఇన్ఫోసిస్ ఫౌండేషన్, మూర్తి ట్రస్ట్ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి అన్నారు. ఎయు పూర్వ విద్యార్థుల సంఘం వార్షిక సమావేశానికి శనివారం ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. పూర్వ విద్యార్థులను, ప్రస్తుత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అజ్ఞాన అంధకారాన్ని తొలగించేదే విద్య అని తెలిపారు. యువత వారి జీవితాలను ప్రకాశవంతంగా మార్చుకోవాలని సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల ప్రయాణం సాధారణ విషయం కాదని, అత్యుత్తమ ఆచార్యుల అనిర్వచనీయ కృషి దీని వెనుక దాగి ఉందన్నారు. వ్యవస్థాపక ఉపకులపతి సిఆర్‌రెడ్డి చేసిన త్యాగం, సర్వేపల్లి రాధాకృష్ణన్ వేసిన బలమైన పునాదులను గుర్తుచేసుకోవాలన్నారు. ప్రతి వ్యక్తీ మాతృసంస్థను, మాతృభూమిని, మాతృభాషను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. భాష మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఒక మిషన్‌ను ఏర్పాటు చేసుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. నేడు అందరి ముందు తాను నిలుచుని మాట్లాడటానికి కారణం తమ ఆచార్యులు, విద్యాసంస్థ కారణమని తాను చదువుకున్న కళాశాలను సుధామూర్తి గుర్తుచేసుకున్నారు. నిత్యం నూతన విషయాలను నేర్చుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఎయు పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గ్రంధి మల్లికార్జున రావు మాట్లాడుతూ.. ఆంధ్ర విశ్వవిద్యాలయం మనలో చాలా మందికి కేవలం ఒక డిగ్రీని మాత్రమే ఇవ్వలేదని, అంతకు మించి దిశానిర్దేశం, విశ్వాసం, జీవితాంతం మనతో ఉండే ఒక గుర్తింపును అందించిందని అన్నారు.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు 16న నియామక పత్రాలు

గుంటూరు జిల్లా ప్రతినిధి : రాష్ట్రంలో ఇటీవల కానిస్టేబుల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంగళగిరి పోలీసు బెటాలియన్ ప్రాంగణంలో మంగళవారం జరిగే సభలో సిఎం చంద్రబాబు అందిస్తారని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లను ఆమె శనివా రం పరిశీలించారు. సభా వేదిక నిర్మాణాన్ని, వేదిక వద్దకు చేరుకునే మార్గాలను, పార్కింగ్ ప్రదేశాలను, వీఐపీల కోసం చేస్తున్న ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. ఇతర జిల్లాల నుండి వచ్చే అభ్యర్థులు, వారి బంధువులు, బందోబస్తుకు వచ్చే పోలీసులకు కల్పించాల్సిన వసతులపై సమీక్షించారు. పరిశీలనలో ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, డిఐజి సత్యఏసుబాబు, గుంటూరు ఎస్పి వకుల్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్, జిల్లా అదనపు ఎస్పి రవికుమార్ పాల్గొన్నారు.

# మామను కొట్టి చంపిన అల్లుడు, అత్తమామలపై హత్య కేసు నమోదు మహబూబాబాద్‌లో సంచలనం

మహబూబాబాద్ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 13 మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న కుటుంబ వివాదం మృతి ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అదనపు కట్నం వేధింపులు, దాంపత్య సమస్యలు చివరకు ప్రాణాంతక దాడికి దారి తీసి ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన విషాద సంఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. బాలాజీ హిల్స్, పాత కలెక్టర్ ఆఫీస్ ప్రాంతానికి చెందిన బానోత్ లాలూ నాయక్ తన కూతురు సాయిలహరికి కురవి మండలం గుండ్రాతిమడుగు పెద్ద తండాకు చెందిన గూగులోత్ గాంధీ బాబు (రా/నీ సీతారాం)ను వివాహం చేశారు. అయితే వివాహం జరిగిన రోజుల నుండి సాయిలహరిపై అదనపు కట్నం పేరుతో భర్త గాంధీ బాబు, అతని తల్లితండ్రులు, ఆడపడుచులు మానసికంగా, శారీరకంగా వేధింపులకు పాల్పడుతున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో 11-12-2025, గురువారం రాత్రి సుమారు 11:30 గంటలకు సాయిలహరి తన తండ్రి లాలూ నాయక్‌కు ఫోన్ చేసి, భర్తతో పాటు అత్తమామలు కలిసి తనపై దాడి చేస్తున్నారని, ప్రాణహాని ఉందని కన్నీటితో తెలియజేసింది. దీనిపై ఆందోళన చెందిన లాలూ నాయక్ తన కుమారుడు ప్రదీప్తో కలిసి మిలిటరీ కాలనీలో ఉన్న నిందితుల ఇంటికి చేరుకున్నారు. అక్కడ చేరుకున్న వెంటనే లాలూ నాయక్‌ను రక్షించడానికన్నా, నిందితుడు గాంధీ బాబు, అతని తల్లితండ్రులు సీతారాం, కవిత ముగ్గురు కలిసి లాలూ నాయక్ మరియు ప్రదీప్‌పై దాడి చేసినట్లు ప్రదీప్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. చేతులతో, పిడిగుద్దులతో తీవ్రంగా కొట్టిన నిందితుల దాడిలో లాలూ నాయక్ ఛాతీ భాగం సహా శరీరంలోని పలు భాగాలపై గాయాలు కావడంతో అక్కడికక్కడే మరణించాడు. ప్రదీప్ కూడా దాడిలో గాయపడ్డాడు. ఈ ఘటనపై ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురు నిందితులపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.





నిందితుల అరెస్టు కోసం ప్రత్యేక బృందాలు పని చేస్తున్నాయి. కేసు యొక్క పూర్తి వివరాలు దర్యాప్తులో వెలుగులోకొచ్చే అవకాశం ఉంది. ఈ ఘోర ఘటనతో ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది.

# గురుకుల పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిని 67 మంది విద్యార్థులకు అస్వస్థత

హైదరాబాద్, నివాస్ న్యూస్ డిసెంబర్ 13 హైదరాబాద్ మాదాపూర్ చంద్రానాయక్‌తండా సర్కార్ బడిలో, బాగ్‌లింగంపల్లిలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తిని మొత్తం 67 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. అంతా క్షేమంగా ఉన్నారని వైద్యులు వెల్లడించారు. చంద్రానాయక్ పాఠశాలలో 44 మంది మధ్యాహ్న భోజనం చేశాక వాంతులు చేసుకున్నారు. ఉదయం నిర్మాణ్ సంస్థ అల్పాహారంలో బోండా, చట్నీ, పాలు సరఫరా చేయడంతో వారంతా అల్పాహారం తీసుకున్నారు. అనంతరం అక్షయపాత్ర



వారు మధ్యాహ్న భోజనం తీసుకురాగా అన్నం, పప్పు, ఆలు కర్రీ, సాంబర్‌తోపాటు పాయసం వడ్డించారు. ఆతర్వాత కొద్దిసేపటికి విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ కొండాపూర్ ఆసుపత్రికి చేరుకొని చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించి మాట్లాడారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్షలు



నూగురు. వెంకటాపురం నివాస్ న్యూస్ డిసెంబర్ 13 జవహర్ నవోదయ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినాయి . శనివారం రోజు జరిగిన పరీక్షలందు మొత్తం 107 మంది విద్యార్థులకు గాను 88 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారు ,కాగా ఆంగ్ల భాష నుం డి. 7గురు, విద్యార్థులు తెలుగు భాషనుండి 12 మంది గైరాజరు అయినారు .విద్యార్థులకి ఎటువంటి అసౌకర్యం కలగకుండా నీటి సదుపాయము, వైద్య సదుపాయం కల్పించడం జరిగింది. ఈ పరీక్ష పర్యవేక్షణ మండల విద్యాశాఖ అధికారి జి వివి, సత్యనారాయణ మరియు, సి ఎల్ ఓ పరంధామయ్య, జె ఎన్ వి ఎస్ టి. పాలేరు నుండి విచ్చేసి పర్యవేక్షణ చేసి ఉన్నారని చీఫ్ సూపరింటెండెంట్, బోల్లె శ్రీనివాస్ తెలియ చేసి ఉన్నారు.

# సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు ఆదివారం నుంచి అడ్వాన్స్ బుకింగ్




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13హైదరాబాద్ సంక్రాంతి పండుగ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను నడపనుంది. ఆదివారం ఉదయం 8గంటల నుంచి అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ చేయనుంది. ప్రయాణికులు ముందస్తు బుకింగ్‌లు చేసుకోవాలని సూచించింది.

# నోయిడా ఎక్స్‌ప్రెస్‌వేపై పొగమంచు.. పదుల సంఖ్యలో వాహనాలు ఢీ



హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 ఉత్తరాదిలో వాయు కాలుష్యం ( తీవ్రత కొనసాగుతోంది. గాలి నాణ్యతా సూచీ ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతోంది. శనివారం తెల్లవారుజామున నోయిడా ఎక్స్‌ప్రెస్‌వేపై పొగమంచు (ఆవనిబవ ఈనీణ) దట్టంగా కమ్ముకోవడంతో పదుల సంఖ్యలో వాహనాలు ఒకదాన్నొకటి ఢీకొన్నాయి . ఈ ప్రమాదంలో వాహనదారులకు గాయాలవడంతో.. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

# ఆదివారం రెండో విడత స్థానిక పంచాయతీ ఎన్నికలు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13**

తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం తో ముగియడంతో, అధికారులు పోలింగ్‌కు సన్నద్ధమవుతున్నారు. మొత్తం 4,332 గ్రామ పంచాయతీలు, 29, 903 వార్డు సభ్యుల స్థానాలకు రెండో విడత ఎన్నికలు ఆదివారం ఉదయం జరగనున్నాయి. ఈ విడతలో ఇప్పటికే 415 సర్పంచ్ స్థానాలు, 8,304 వార్డులు ఏకగ్రీవమయ్యా యి. మిగిలిన 3,911 సర్పంచ్ స్థానాలకు 14వ తేదీన పోలింగ్ జరగనుంది. ఈ స్థానాలకు దాదాపు 28,278 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగనుంది. అనంతరం 2 గంటల నుంచి కౌంట్ ప్రక్రియ ప్రారంభం కానుంది.ఇదిలా ఉండగా, ఇటీవల ముగిసిన తొలి విడత గ్రామ పంచా యతీ ఎన్నికల ఫలితాలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. మొత్తం 3,834 సర్పంచ్, 27,600కు పైగా వార్డులకు జరిగిన తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభమైన కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు అద్భుతమైన సత్తా చాటారు.తొలి విడత లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు ఏకంగా 2,872 స్థానాల్లో విజయం సాధించారు. పల్లెపోరును ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నామని ప్రకటించినా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మద్దతుదారులు కేవలం 1,160 స్థానాల్లో మాత్రమే గెలుపొందారు.బీజేపీ మద్దతుదారులు దారుణం గా కేవలం 195 స్థానాలకే పరిమితమయ్యారు. 460 మంది స్వతంత్ర అభ్యర్థులు కూడా విజయం సాధించారు. తొలి విడత ఎన్నికల సందర్భంగా, కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలకు అనుమతి ఇవ్వలేదు.




ఇప్పుడు, తొలి విడత ఫలితాల జోరుతో రెండో విడత పోలింగ్‌కు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు సన్నద్ధమవు తున్నారు. ఇక మూడో విడత ఎన్నికలకు పోలింగ్ ఈనెల 17న జరుగనుంది.

# ఆ ఎమ్మెల్యేలకు, టీ న్యూస్‌కు కవిత నోటీసులు

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మరో సంచలన పరిణామం చోటుచేసుకుంది. బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, టీ న్యూస్‌లకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇవాళ(శుక్రవారం) లీగల్ నోటీసులు పంపించారు. ఈ నోటీసులో పలు అంశాలను ప్రస్తావించారు.తనపై, తన భర్త అనిల్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేశారంటూ నోటీసులో తెలిపారు. వారం రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఈ విషయం తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.కాగా, తెలంగాణ జాగృతి జనం బాట పేరిట కవిత విస్తృతంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ప్రజా సమస్యల పరిష్కరం కోసమే జనం బాట చేపట్టినట్లు కవిత




ప్రకటించారు. మొదటగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జనం బాట కార్యక్రమం చేపట్టిన కవిత ఇప్పుడు మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారు. నిన్న(గురువారం) నగరంలోని మలక్‌పేట, యాకుత్‌పురా, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల్లో పర్యటించారు కవిత.స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను కవిత తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నేతలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై షాకింగ్ కామెంట్స్ చేశారు కవిత. ఆమె చేసిన వ్యాఖ్యలకు మాధవరం కృష్ణారావు కూడా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు కవిత నోటీసులు పంపించినట్లు సమాచారం.

# ఇలాంటి అబ్బాయిలకు గుణపాఠం నేర్పించాల్సిందే సుప్రీంకోర్టు

హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 - ముంబయి హిట్-అండ్-రన్ కేసులో నిందితుడు మిహిర్ షాకు సుప్రీం కోర్టు బెయిల్ తిరస్కరించింది. చేసిన నేరానికి గానూ.. కొన్ని రోజుల పాటు జైల్లో ఉండాల్సిందేనని పేర్కొంది. శివసేన మాజీ నాయకుడి కుమారుడు మిహిర్ షా.. గత ఏడాది జులైలో వర్లీ ప్రాంతంలో మద్యం మత్తులో బీఎండబ్ల్యూ కారును వేగంగా నడుపుతూ ముందువెళ్తున్న స్కూటీని ఢీకొట్టాడు. ఈ ఘటనలో మహిళ మృతి చెందగా.. ఆమె భర్త తీవ్రంగా




గాయపడ్డారు. అనంతరం అతను పరారయ్యాడు.

# నార్కట్ పల్లి మండలం ఔరావాణి గ్రామంలో వింత ఘటన



నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 13 మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో బియార్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి కల్లూరి బాలరాజు ఓడిపోవడంతో దేవుని ఫోటో తో తను, తన భార్య పురుగుల మందు డబ్బా పట్టుకొని ఇల్లు ఇల్లు తిరుగుతూ ఓటుకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలనిఅభ్యర్థన.- బియార్ఎస్ అభ్యర్థిపై 448 ఓట్లతో జక్కిలి పరమేష్ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి గెలుపు. గ్రామంలో 1577 ఓట్ల ఉండగా 1494 ఓట్లు పోలైనవి.

# ఓటు వేసేందుకు స్వగ్రామానికి బైక్‌పై వెళ్తూ, రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13**

హైదరాబాద్ లో ఉంటూ రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు స్వగ్రామం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామానికి బైక్‌పై బయలుదేరిన బుర్ర కళ్యాణ్(27), నవీన్(27) అనే స్నేహితులుఈ క్రమంలో స్టేషన్ ఘనపూర్ సమీపంలోని రాఘవపూర్ వద్ద జాతీయ రహదారిపై వీరి బైక్‌ను ఢీకొన్న గుర్తు తెలియని వాహనంప్రమాదంలో ఇద్దరు స్నేహితులు అక్కడికక్కడే మృతి

# శబరిమలలో ఘోర ప్రమాదం ఏపీ భక్తులపైకి దూసుకెళ్లిన ట్రాక్టర్

**కేరళ/హైదర్ బాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13**

కేరళ: శబరిమలలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. కొండదిగే సమయంలో అదుపుతప్పిన ట్రాక్టర్ భక్తులపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో 9 మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అయ్యప్ప భక్తులు తీవ్రంగా గాయపడగా, పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, ఇతర భక్తులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ ప్రారంభించారు. శబరిమల యాత్ర మార్గంలో భద్రతా చర్యలను మరింత కఠినంగా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.



# మైనర్ బాలికను డ్రగ్స్ ఉచ్చులోకి లాగిన వారిపై కఠిన చర్యలు తప్పవు : ఈగల్ ఐజీ ఏ.కె.రవికృష్ణ


**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 13**

లాలాపేట పోలీసు స్టేషన్ పరిధిలోని చిన్న బజార్ ప్రాంతంలో చోటు చేసుకున్న మైనర్ బాలికను డ్రగ్స్ మత్తు ఉచ్చులోకి లాగిన ఘటన సంచలనం రేపింది. ఈ కేసులో నిందితులపై కఠిన చర్యలు తప్పవని ఈగల్ ఐజీ ఏ.కె. రవికృష్ణ స్పష్టం చేశారు.ఇంటర్మీడియట్ చదువుతున్న 17 ఏళ్ల బాలికను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన ఇద్దరు యువకులు ప్రేమ పేరుతో మాయ చేసి మాదక ద్రవ్యాలకు బానిసగా మార్చినట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లి తీవ్ర మానసిక ఆవేదనకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, కుటుంబ సభ్యులు ఆమెను గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న వెంటనే ఈగల్ ఐజీ ఏ.కె. రవికృష్ణ, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, చట్ట పరంగా నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.గుంటూరు ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ "బాలిక డ్రగ్స్‌కు ఎలా అలవాటు పడింది? ఎవరు సరఫరా చేశారు? అనే కోణంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేస్తోందని, త్వరలోనే నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి, కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు.గడచిన మూడు నెలల్లో 150 మందిపై మాదక ద్రవ్యాల వినియోగం కేసులు నమోదు చేశామని తెలిపారు. కళాశాలల విద్యార్థులు కూడా డ్రగ్స్ బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, "సంకల్పం" కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, తాజాగా "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో" కార్యక్రమం ద్వారా ప్రజల్లో



చైతన్యం కలిగించామని అన్నారు.అధికారులు బాలికకు కౌన్సెలింగ్ నిర్వహించి, డీ-అడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి చేరుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాస్, లాలాపేట సీఐ శివ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ వి పాలిటెక్నిక్ కాలేజీలో అన్యమత బోధన, నెట్లో చక్కర్లు కొడుతున్న



**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ డిసెంబర్ 13**

తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అన్యమత బోధన కలకలం రేపింది. లెక్చరర్ మాధవి బోర్డుపై తెలుగులో అమ్మ-నాన్న యేసుప్రభువు, అక్క-అన్న-యేసుక్రీస్తు అని రాసినట్లున్న ఓ వీడియో వైరలవుతోంది. దీంతో శ్రీవారి కాలేజీల్లో ఇలాంటి అన్యమత ప్రచారాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తూళ్లూరులో 'నయీ చేతన' కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్





అమరావతి, డిసెంబర్ 13**నివాస్ న్యూస్ ప్రతినిధి** తుళ్లూరు లోని స్థానిక మేరీ మాత స్కూల్ ప్రాంగణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'నయీ చేతన' కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.'నయీ చేతన' కార్యక్రమంలో ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్, కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్, మిషన్ శక్తి, స్కిల్ కాంపిటీషన్ తదితర స్టాల్స్ ను ఏపీ హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఏపీ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల, సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కార్యక్రమానికి ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పెమ్మసాని చంద్రశేఖర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూకుటుంబ కర్తవ్యాల నుంచి కంప్యూటర్ కోడింగ్ వరకు డ్వాక్రా సంఘాల నుంచి సరిహద్దుల వరకు సత్తా చాటగల తెలుగు ఇంటి ఆడపడుచులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియచేసారు.మహిళల్లో ఉండే మౌనం వారి బలహీనత కాకూడదని మౌనం అణచివేతకు అంగీకారం కాకూడదని చెప్పారు.మహిళల భద్రత, గౌరవం, సాధికారతను గ్రామీణ అభివృద్ధిలో ఒకటిగా నిలిపే కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ 'నయి చేతన' ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్ సి ఆర్ బిప్రకారం ప్రతి ఏటా సుమారు 4.5 లక్షల కేసులు మహిళలపై వేధింపులు హింసకు సంబంధించినవి నమోదు అవుతున్నాయన్నారు.ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్లో రూ. 10 కోట్ల వరకు ఖర్చు చేసి 100 రిసోర్స్ సెంటర్లను ప్రారంభించారని చెప్పారు.మరో వంద రిసోర్స్ సెంటర్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని, కేవలం నిర్మాణాలే కాకుండా ఆ సెంటర్లను ఉపయోగించుకునేలా, మహిళలకు అవగాహన కల్పించి, మహిళలను ఆ సెంటర్లకు పంపగలిగినప్పుడే మంచి ఫలితాలు దక్కుతాయాన్నారు.మహిళలకు భద్రత కరువైనప్పుడు దేశవ్యాప్తంగా 181 నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సౌకర్యాన్ని మహిళలు అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. నేడు ఆంధ్రప్రదేశ్లో రూ. 60 వేల కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే ఉచిత సిలిండర్లు, ఫ్రీ బస్సులు, రైతులకు సంక్షేమ పథకం, అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం వంటి ఎన్నో పథకాలను ప్రజలు సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. మన రాష్ట్రంలో డ్వాక్రా గ్రూపులను మొదటిగా ప్రవేశపెట్టింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని గుర్తు చేశారు. దేశంలో లింగ వివక్షను ఎదుర్కొనేందుకు పరిష్కారంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నారని చెప్పారు.స్వయం సహాయక గ్రూపు మహిళలందరూ ఇలాంటి కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూజెండర్ ఈక్వాలిటీ అనేది వంటగది నుంచి ప్రారంభం కావాలన్నారు. రాజధానిగా అమరావతి కావాలని కోరుకుంటూ, బూటు కాలులతో తన్నులు తిని రెండేళ్లు పోరాడిన మహిళా మణులకు నమస్సుమాంజలి తెలిపారు. భారతదేశంపై వికృతకాండ సృష్టించిన ముష్కరులపై విరుచుకుపడ్డ భారత సైన్యానికి నాయకత్వం వహించిన ఆర్మీ, నేవీ మేజర్లు ఇద్దరు మహిళలే అని గుర్తు చేశారు. ఇటీవలే ఉమెన్స్ వరల్డ్ కప్ తో భారత మహిళా క్రికెట్ క్రీడాకారులు తమ సత్తా ప్రపంచానికి చాటారని అన్నారు. ప్రతీ ఇంట్లో తల్లిదండ్రులు మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూస్తే సమాజంలో ఎలాంటి వేధింపులు, హింసాత్మక ఘటనలు జరగవన్నారు.ఇలాంటి సమావేశంలో నిలబడి నాకు మాట్లాడగలిగే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రికి, విద్య మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూఎప్పుడైతే మహిళలు అభివృద్ధి చెందుతారో అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ అంటుంటారని చెప్పారు. అందుకు అనుగుణంగానే మహిళ సంక్షేమం అభివృద్ధి జరగాలని సదుద్దేశంతో ఈ జెండర్ ఈక్వాలిటీని సమర్థిస్తూ నేడు జెండర్ రిసోర్ సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూసమానత్వం అనేది చిన్నతనం నుంచి అలవాటు కావాలని అది ఇంటి నుంచే మొదలవ్వాలని సూచించారు.మగ పిల్లలు, ఆడపిల్లలు సమానంగా ఉండేలా తల్లిదండ్రులు చిన్నతనం నుంచి అలవాటు చేయాలన్నారు. నైపుణ్యంతో కూడిన పనులు మహిళలు చేస్తుంటారని అన్నారు.గత ప్రభుత్వంలో పిల్లల చదువు కోసం రూ. 13 వేలు అందజేసిన సమయంలో మగ పిల్లలను కాన్వెంట్లకు పంపి, ఆడపిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిన విధానం మనం చూసామన్నారు.ఆ విధానాన్ని మార్చాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం ద్వారా బాలబాలికలు ఇద్దరినీ కాన్వెంట్లకు పంపే పరిస్థితి ఏర్పడిందన్నారు. డ్వాక్రా గ్రూపులలో ఈ జెండర్ సమానత్వం, మగవారిలో మార్పు తీసుకురావడం వంటి అంశాలపై చర్చ జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈవో వీ. కరుణ (ఐఏఎస్), డబ్ల్యూడసిడి సెక్రటరీ టూ గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఏ. సూర్యకుమారి (ఐఏఎస్), గుంటూరు జిల్లా జె.సి ఆసుతోష్ శ్రీవాత్సవ (ఐఏఎస్), డి.ఆర్.డి.ఎ ఇంచార్జ్ పి.డి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వర్ణోత్సవ వేడుకలకు హాజరైన విద్య శాఖ మంత్రి నారా లోకేష్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 నూతన సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించారు. డాన్ బాస్కో ప్రేమ్ నివాస్ పాఠశాల వ్యవస్థాపకులు రెవరెండ్ ఫాదర్ తోమస్ చిన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. 50 ఏళ్లుగా దివ్యాంగులకు, అనాథ పిల్లలకు విద్య , వైద్యం అందిస్తున్న డాన్ బాస్కో సంస్థకు అన్ని విధాలా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.



# హైదరాబాద్ ఎఫ్ ఎం సి సి.లో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీ.డీ.జనార్ధన్ చైర్మన్ గా 'ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ' రూపొందించిన 'సజీవ చరిత్ర పుస్తకం ఆడియో రూపం' విడుదల కార్యక్రమం.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 పాల్గొని ఆడియో రూపంలో రూపొందించిన '1984 ఆగస్టు పరిరక్షణోద్యమం సజీవ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి.రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ఎన్టీఆర్ ముద్ర శాశ్వతమైనది, విశిష్టమైనది.సూర్యచంద్రులు ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరు ఎప్పటికీ నిలిచిపోతుంది ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

# ఇంధన సంరక్షణలో ఏపికి జాతీయ అవార్డు

అమరావతి:**నివాస్ న్యూస్ ప్రతినిధి** జాతీయ ఇంధన సామర్థ్య రంగంలో ? నాలుగోసారి ఇంధన సంరక్షణ అవార్డు రాష్ట్రం సాధించిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. గ్రూప్-2 విభాగంలో రాష్ట్రం తొలిస్థానంలో నిలిచి ఈ అవార్డును సాధించిందని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రం ఇంధన సంరక్షణ, ఇంధన సామర్థ్య అభివృద్ధి రంగాల్లో స్థిరంగా ముందుకు సాగుతున్న పురోగతిని ప్రతిబింబించే అసాధారణమైన మైలురాయి ఈ అవార్డు అని తెలిపారు. అత్యంత సృజనాత్మకంగా, అన్ని రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా ఇంధన సామర్థ్యాన్ని పెంపొందిస్తున్న రాష్ట్రంగా నిలిచిందని తెలిపారు. ఇంధన సామర్థ్య కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు, పారిశ్రామిక, మున్సిపల్, వ్యవసాయ, డిస్కం, రవాణా వంటి అన్ని ప్రధాన రంగాల్లో పురోగతి కనబరచడంతోనే అవార్డు కైవసం చేసుకుందని వివరించారు. సమగ్ర విస్తృత, ప్రభావవంతమైన విద్యుత్ ఆదా కార్యక్రమాలను అమలు చేయడంలో దేశంలోనే అగ్రస్థానంలో రాష్ట్రం ఉందని పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పాటు ప్రజల పూర్తి సహకారంతోనే జాతీయ స్థాయిలో గుర్తింపు సాధ్యమయిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎపి ఇంధన పరిరక్షణ సమితి సిఇవో, జెన్‌కో ఎండి ఎస్ నాగలక్ష్మిని, ప్రభుత్వ శాఖలను ఆయన అభినందించారు. జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి



ద్రౌపది ముర్ము చేతుల మీదగా ఢిల్లీలో ఈ అవార్డును అందుకునేందుకు ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి ఎల్ శివశంకర్‌ను రాష్ట్రప్రతినిధిగా నామినేట్ చేసినట్లు ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలు, విద్యార్థులు, పరిశ్రమలు మరింత చొరవతో పాటు బాధ్యతాయుతంగా ఇంధన సామర్థ్యాన్ని గరిష్టస్థాయిలో పెంపొందించేందుకు ఎపిఎస్ఈసిఎం మరింత విస్తృత స్థాయిలో పనిచేస్తుందని సిఇవో నాగలక్ష్మి తెలిపారు. 2024లో 87.25 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిందని, ఈ సారి 89.25 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు.

# ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ పండుగ మెస్సీ మెరుపులు, సీఎం రేవంత్ గోల్




హైదరాబాద్ నివాస్ న్యూస్ డిసెంబర్ 13 హైదరాబాద్ (ఉప్పల్)ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ అభిమానులకు కన్నుల పండుగలా మారిన ఫ్రెండ్లీ మ్యాచ్‌లో ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ తన క్లాస్‌ను చూపించగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గ్రౌండ్‌లోకి దిగుతూ క్రీడాభిమానులను ఉత్సాహపరిచారు.మ్యాచ్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఒక గోల్ సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మరోవైపు మెస్సీ రెండు అద్భుత గోల్స్ చేసి స్టేడియాన్ని హోరెత్తించారు. ప్రతి టచ్‌కు అభిమానుల నుంచి జైజైలు వినిపించాయి.మ్యాచ్ అనంతరం మెస్సీ స్టేడియంలోని ఫ్యాన్స్‌కు అభివాదం చేస్తూ చిరునవ్వులు చిందించారు. ఇరు జట్లతో కలిసి మెస్సీ?రేవంత్ రెడ్డి ఫొటోలు దిగడం ఈ ఈవెంట్‌కు ప్రత్యేక హైలైట్‌గా మారింది. ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్ హైదరాబాద్ క్రీడా చరిత్రలో మరపురాని ఘట్టంగా నిలిచింది.



# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక



సంపుటి : 02 సంచిక : 21 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, ఆదివారం.14 .12.2025 పేజీలు : 7 వెల : రూ.4




WE BUY
GOLD
WE RELEASE
GOLD
SPOT CASH FOR GOLD
మేము మీ బంగారాన్ని
విడుదల చేస్తాము మరియు కొంటాము
తక్షణ నగదు ఇస్తాము



CALL:-9000005078, 9133935333

Dr. Prakash Jadav
Managing Director
Cell : 90000 05078
Off : 76720 05078

SRI VINAYAKA
SOLAR SYSTEMS
Future Depends on what 'U' do today
Web : solarvinayaka.com



1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.

SRI VINAYAKA
SOLAR SYSTEMS
Future Depends on what 'U' do today

1st Floor, # 5-6-33/2,
Opp. SBI Bank,
Bhavani Medical Shop
Bus Depot Road, KHAMMAM.
Web : solarvinayaka.com

adani Solar
TATA POWER SOLAR
WAAREE
PREMIER ENERGIES
ANCHOR by Panasonic
swelect
SAATVIK GREEN ENERGY
vikram solar
onix



ఇంతవరకు మీరు విద్యుత్‌ని వాడుకొని బిల్లు కట్టినారు కానీ
ఇప్పుడు విద్యుత్‌ను ఉత్పత్తి చేసి మీరు కావల్సినంత వాడుకోవడం ద్వారా
మీ బిల్ '౦' అవుతుంది
మిగిలిన విద్యుత్ యూనిట్స్ గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా
అదనపు ఆదాయం పొందవచ్చు.

78,000 సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 78,000 రూ॥ సబ్సిడీ

సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 30 సం॥ల ఉచిత విద్యుత్ 30

90% సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 90% బ్యాంక్ లోన్ సదుపాయం

సోలార్ ప్యానెల్ ఫిట్టింగ్‌పై 5 సం॥ల సులభ వాయిదా పద్ధతి 5

మా సర్వీసెస్ :

ఇంటిపై సోలార్ రూఫ్‌టాప్ గ్రిడ్ / ఆఫ్ గ్రిడ్ / హైబ్రిడ్
వ్యాపార సముదాయాలు / పరిశ్రమలు
సోలార్ వాటర్ హీటర్స్, సోలార్ వాటర్ పంప్స్
సోలార్ కంచె (ఫెన్సింగ్) నిర్మాణం.

సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ అంటేఏమిటి?

సౌరశక్తి సూర్యుని నుండి స్వీకరించే విధానము పునరుత్పాదక శక్తి అంటారు. ఈ సూర్య శక్తిని ఉపయోగించు కోవడానికి మనం పైకప్పులపై లేదా ఏదైనా సాధ్యమయ్యే ప్రదేశాలలో సౌర ఫలకాలను వ్యవస్థాపించాలి.

సోలార్ రూఫ్‌టాప్ ఎలా ఉపయోగపడుతుంది?

సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్‌లను ఇన్‌స్టాల్ చేయడం ద్వారా మనం సూర్యుడి నుండి DC కరెంట్‌ను అందుకుంటాము. DC ని AC కరెంట్‌గా మార్చగలిగితే (ఇన్వర్టర్ ద్వారా చేయవచ్చు) మనం ఈ కరెంట్‌ని మన రోజు వారీ విద్యుత్ సంబంధిత కార్యకలాపాలైన లైట్స్, ఫ్యాన్స్, గ్రైండర్, AC, రిఫ్రిజరేటర్, వాటర్ హీటర్ మొదలైన వాటికోసం ఉపయోగించువచ్చు.

సబ్సిడీకి ఎవరు అర్హులు?

డొమెస్టిక్ యూజర్లు లేదా వ్యక్తిగత ఇంటి యజమానులందరూ ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన సబ్సిడీకి అర్హులు!

సౌరశక్తి డబ్బు ఆదా చేసేపథకమా?

అవును, ఇది ఖచ్చితంగా డబ్బు ఆదా చేసే పథకం! మీరు మీ మొదటి 5 సంవత్సరాల కరెంట్ బిల్లు పెట్టుబడి పెట్టగలిగితే, మీరు తదుపరి 25 సంవత్సరాల కరెంట్ బిల్లును ఆదా చేసుకోవచ్చు. మరియు సోలార్ ఇన్‌స్టాలేషన్ మొదటి నెల నుండి మీరు "0" కరెంట్ బిల్లు పొందుతారు.

నాకు ఎంత సబ్సిడీ లభిస్తుంది?

1 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 30,000
2 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 60,000
3 KW - 10 KW ఇన్‌స్టాలేషన్ కోసం : 78,000
పైన పేర్కొన్న స్లాబ్‌లు కేంద్ర ప్రభుత్వం మీ ఖాతా లోకి ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన! దానా అందింపచేస్తాయి.








నివాస్ న్యూస్

Contact : 90000 05078
9133935333

SVS SOLARS
Sri vinayaka solars




నివాస్ న్యూస్
9000005078,7672005078 solarvinayaka.com@gmail.com

SVS SOLARS
Sri vinayaka Solar
ఈ రోజే
సోలార్ కి మారండి
మరియు అంతులేని
ఆనందాన్ని పొందండి!
సస్టైనబుల్ పవర్ తో






Rs. 78,000 /- Subsidy
సోలార్ కన్సల్టేషన్ కోసం
ఈరోజే సంప్రదించండి!
నివాస్ న్యూస్
9000005078,7672005078 solarvinayaka.com@gmail.com